క్లుప్తంగా

కురుమూర్తిస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ



చిన్నచింతకుంట: మండలంలోని అమ్మాపురం కురుమూర్తిస్వామిని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా అయ్యప్ప మాలధారుల బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట కురుమూర్తిస్వామి ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

మరియమ్మ ఆలయంలో దుర్గాహోమం



గండేడ్: మండలంలోని చెన్నాయిపల్లిలోని మరియమ్మ ఆలయంలో బుధవారం పూజారి వెంకటరమణ సమక్షంలో ఆలయ ధర్మకర్త జాన్యానాయక్ దంతుల ఆధ్వర్యంలో దుర్గాహోమం నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు పుణ్యవచనం, అభిషేకం చేశారు. ఏడు గంటలకు గణపతి, నవగ్రహ, దుర్గాహోమం, బలిప్రదానం పుర్ణాహుతి నిర్వహించారు. హోమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో డీసీటీఓ రాంచందర్, ఎంఈఓ అంగూర్‌నాయక్, పాండునాయక్, గోపాల్‌నాయక్ పుల్యానాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో పట్టివేత



అడ్డాకుల: మండలంలోని కన్మనూర్ రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను బుధవారం పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. అమరచింతకు చెందిన ప్యాసింజర్ ఆటోలో 4సంచుల రేషన్ బియ్యాన్ని కన్మనూర్ నుంచి తరలిస్తుండగా స్థానికులు ఆటోని నిలిపి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెళ్లి ఆటోని స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చామని, వారు వచ్చి బియ్యాన్ని పరిశీలించాక కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ చెప్పారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీఆర్టీయూ మద్దతు



మహమ్మదాబాద్: సమస్యల పరిష్కారం కోసం 16రోజులగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీఆర్టీయూ టీఎస్ నాయకులు బుధవారం మద్దతు పలికారు. ప్రభుత్వం సత్వరమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీంరెడ్డి, శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాదర్, బసయ్య పాల్గొన్నారు.

భోజనం పాకెట్ల పంపిణీ



స్టేషన్ మహబూబ్‌నగర్: జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు శామ్యూల్ దాసరి బుధవారం పట్టణంలోని పలు చోట్ల నిరుపేదలకు భోజన పాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పండుగ రోజు తమవంతు సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. క్రాంతి కిరణ్, ప్రకాశ్‌రాజ్, బెంజిమెన్‌రాజ్, మెల్కిసెడక్, గ్లోరి, రక్షణ దుర్గం మినిస్ట్రీస్ దాసరి ప్రసాద్, దాసరి సుందర్, డేవిడ్, ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.



దేవరకద్రలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



మిడ్జిల్‌లో కేక్ కట్ చేస్తున్న..



మహబూబ్‌నగర్‌లోని షాలెం చర్చిలో..



మిడ్జిల్ మండలం వాడ్యాల్‌లో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ఎటుచూసినా పండుగ సందడి

సాక్షి నెట్‌వర్క్: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రీస్తు సందేశం ఇచ్చారు. కేక్ కట్ చేసి క్రైస్తవులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మహబూబ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. పట్టణంలోని ఎంబీ, మోతీనగర్‌లోని బెతస్థ, క్రిస్టియన్‌పల్లిలోని బెత్లహం చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

■ మహబూబ్‌నగర్‌లోని ఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, కల్వరి ఎంబీసీ చర్చి వైస్ చైర్మన్ టీఐ.జేకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి టీఏ.స్టీఫెన్, సహ కోశాధికారి టైటస్ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు వినోద్‌కుమార్, సీజే బెనహర్, దాసరి శామ్యూల్, సిరాజ్‌ఖాద్రీ, రాములు యాదవ్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

■ మహబూబ్‌నగర్‌లోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గల రెమా వర్షిప్ చర్చిలో పాస్టర్ బీఎస్ పరంజ్యోతి అధ్యక్షతన క్రిస్మస్ వేడుకల్ని నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు దుస్తులు, చిన్నారులకు బహుమతులు అందజేశారు.

■ డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలోని తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు.

■ మహబూబ్‌నగర్‌లోని కమలానెహ్రూ కాలనీలోని షాలెం ఎంబీ చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు బండ సునీల్, ఏలియా డేవిడ్, విజయ్‌కుమార్, రాజశేఖర్, సందీప్, సునీల్ ఉన్నారు.

■ మిడ్జిల్ మండలంలోని వాడ్యాల్, మున్ననూర్, చిల్వేర్, దోనూర్, మిడ్జిల్, వెలుగోమ్ముల గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిడ్జిల్‌లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. వెంకటయ్య, సాయిలు, మల్లికార్జున్‌రెడ్డి, జహంగీర్, ఉస్మాన్, సంపత్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

■ జడ్చర్లలోని ఎంబీ బేతని, సెంటినరీ, పెంథకోస్ట్, హోసన్న మందిరంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కొండేడు, గంగాపూర్, కుర్వగడ్డపల్లి గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో సంఘ కాపరి విలియంబూత్, సంఘ అధ్యక్షుడు ఫిలెమోన్, కార్యదర్శి తిమోతి, కోశాధికారి విద్యాసాగర్ పాల్గొన్నారు.

■ అడ్డాకుల మండల కేంద్రంలోని ఎంబీ చర్చిలో పాస్టర్ చంద్రోశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

■ దేవరకద్ర మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌రెడ్డి, నాయకులు అంజిల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాంపాండు పాల్గొన్నారు.

■ నవాబుపేట మండలంలోని తీగలపల్లి, మల్లారెడ్డిపల్లి, నవాబుపేట, దయపంతులపల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తీగలపల్లిలో వైఎస్‌ఆర్ పార్టీ మాజీ కన్వీనర్ మరియమ్మ పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రసంగి, శ్యామ్యుల్, డేవిడ్, మేరీ, ప్రభాకర్ పాల్గొన్నారు.

■ చిన్నచింతకుంట మండలంలోని నెల్లికొండ, ఉంద్యాల, చిన్నచింతకుంట చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అరవింద్ కుమార్‌రెడ్డి, ముఖ్యప్రసంగికులు శ్యామ్‌రావు, పాస్టర్ ఎస్ ఏ గిద్యోన్, మోషే, ఆనంద్, సుదర్శన్, జి జి పాల్, ఎస్ శేఖర్, ప్రతాప్, శ్యాంసన్ ఉన్నారు.



జడ్చర్లలోని ఎంబీ చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు



మహబూబ్‌నగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



అడ్డాకులలో క్రిస్మస్ వేడుకలు..



మహబూబ్‌నగర్‌లో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

హిందువులను సంఘటితం చేసేందుకు కృషి

మహబూబ్‌నగర్ రూరల్: హిందువులను సంఘటితం చేసేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) కృషి చేస్తుందని మండ్య ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గాజులపేట గ్రామంలో వార్షికోత్సవంలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ పథసంచలన్ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాషాయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ భగవద్గీత చదవాలన్నారు. బుద్ధాపూర్ కండ కార్యవాహ నంబి రమేష్‌కుమార్, రాజేష్, చంద్రశేఖర్, బద్రీనాథ్ పాల్గొన్నారు.

దేవాలయం కేంద్రంగా సత్సంగం నిర్వహించాలి



స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రతి కార్యకర్త దేవాలయాన్ని కేంద్రంగా చేసుకొని సత్సంగం నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సత్సంగ సంయోజక పండరీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలో వీహెచ్‌పీ మండలస్థాయి కార్యకర్తలకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పండరీనాథ్ మాట్లాడుతూ వీహెచ్‌పీ అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వీహెచ్‌పీ జేష్ఠ కార్యకర్త ఆలూరి గంగయ్య, విభాగ్ కార్యదర్శి అద్దని నరేందర్, మఠం రాజయ్య, రాచాల జనార్ధన్, నలిగేశి లక్ష్మినారాయణ, బుట్ట శ్రీనివాస్, శ్రీధర్ బాబు, బాలశివుడు తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కుల కోసం పోరాడిన కారెం శివాజీ



మహబూబ్‌నగర్ రూరల్: దళితుల హక్కుల కోసం 30సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమించిన పోరాటయోధుడు కారెం శివాజీ అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య అన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కారెం శివాజీ 55వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్ణ, రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, నాయకులు రాఘవేందర్, చలపతి, వెంకటేష్, శ్యామ్‌సుందర్, శ్రీనివాసులు, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని వినతి

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం సద్దల్‌గుండ్‌కు చెందిన దివాకర్ యాదవ్ డబుల్‌బెడ్ రూమ్ కేటాయించాలంటూ బుధవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పీహెచ్‌సీ కోటాలో తనకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఆయన ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

వాజ్‌పేయి జీవితం ఆదర్శం



అడ్డాకుల మండలం రాచాలలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

- ఎంపీ డీకే అరుణ
- వాజ్‌పేయికి ఘన నివాళి

పాలమూరు: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం నేటితరాలకు ఆదర్శమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని సాందీపని ఆవాసంలో ఎంపీ మొక్కలు నాటడంతో పాటు పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు వాజ్‌పేయి కలలను సాకారం చేసే దిశగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాములు, పాండురంగారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, అంజయ్య, జయశ్రీ, హరికృష్ణ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి పురస్కరించుకుని బుధవారం హౌజింగ్ బోర్డు కాలనీ వృద్ధాశ్రమంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల నాగరాజు, రమేష్, సామల నర్సింహులు, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, బాలవర్ధన్‌గౌడ్, బాలకృష్ణ, కొంగళి శ్రీకాంత్, మధు, బుక్క నవీన్, వెంకట్ పాల్గొన్నారు.

■ అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలోని కోట బురుజు వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మిడ్జిల్ మండల కేంద్రంలో..



జడ్చర్లలోని వృద్ధాశ్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కార్యక్రమంలో పిల్లి సూర్యనారాయణ, చరణ్‌సింగ్, బొక్క సురేష్, చాకలిగోపి, తిరుపతయ్య, రాఘవరెడ్డి, రాములు, హరికృష్ణ, రంజిత్, రాంరెడ్డి తదితరులున్నారు.

■ మిడ్జిల్: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో, ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు నరేందర్, నరేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో క్రీడలు నిర్వహించాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల: గ్రామాల్లో తరుచూ క్రీడలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన మద్దూరి సత్యనారాయణరెడ్డి స్మారకార్థం ఆయన కుమారుడు చంద్రమోహన్‌రెడ్డి నిర్వహించిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. 44జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో పెద్దమందడి జట్టుపై గెలుపొంది అడ్డాకుల జట్టు విజేతగా నిలిచింది. ఈ ముంగిపు కార్యక్రమానికి హాజరైన ఆల విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన అడ్డాకుల జట్టుకు రూ.30వేల నగదు, రన్నరప్ పెద్దమందడి జట్టుకు రూ.20వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ పోటీలను నిర్వహించిన నిర్వాహకుడు చంద్రమోహన్‌రెడ్డిని ఆయన సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, నిర్వాహకుడు చంద్రమోహన్‌రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జయన్నగౌడ్, చక్రపాణిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఖాజాఘోరీ, మహేష్, బాలరాజు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి వైదొలగించాలి

అడ్డాకుల: డా.బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి వైదొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండి యా(అంబేడ్కర్) జిల్లాఅధ్యక్షుడు కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం మూసాపేట మండలంలోని పోల్కంపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నర్సింహులు, వెంకటయ్య, మహేందర్, బాలయ్య, మల్లేష్, శేఖర్ ఉన్నారు.



రేపు బాలోత్సవ్ కార్యక్రమం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో రేపు(శుక్రవారం) బాలోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అడ్వొకెట్ బెక్కం జనార్దన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుస్రుత ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు 365రోజులు చదువుల పేరుతో ఒత్తిడి చేస్తున్న వ్యవస్థలో వారికి ఉపశమనాన్ని కల్పించేందుకు బాలోత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ విభాగాల్లో నిర్వహించే కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ ప్రతిభ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభకు రజకులు తరలిరావాలి

జడ్చర్ల టౌన్: జనగామలో జరిగే బహిరంగసభకు రజకులు పెద్దఎత్తున తరలిరావాలని రజకసంఘం జాతీయ నాయకుడు నడిమింటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జడ్చర్లలో రజక, ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఆయాపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, ఎంబీ బాలకృష్ణ, లత, నిరంజన్, జంగయ్య, వెంకటేశ్, రంగయ్య, రాజు, కోటకాడి శేఖర్, యాదయ్య, చిన్నయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపటి నుంచి యాబా దర్గా ఉర్సు

జడ్చర్ల టౌన్: స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న హజ్రత్ ఖాజాఅబ్దుల్లా బిన్ సిద్దిఖి చిస్తిమిర్జాయి యాబా దర్గా ఉర్సు శుక్రవారం నుంచి ప్రారంభం కానుందని దర్గా పీఠాధిపతి కిజర్‌బిన్‌హుసేన్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. 27న గుసులే షరీఫ్, 28న గంధోత్సవం ఉంటాయన్నారు. గంధోత్సవంలో భాగంగా రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమయ్యే ఊరేగింపు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి కరెంట్ ఆఫీస్ ఎదురుగా మదీనతులూం రోడ్డు ద్వారా దర్గాకు చేరుకుంటుందన్నారు. 29న దీపారాధన, 30న ఖత్మే ఖురాన్ కార్యక్రమాలుంటాయన్నారు. ఈ ఉర్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారన్నారు.

దరఖాస్తుదారుల గుర్తింపు

జడ్చర్ల: స్థానిక 3వ వార్డులో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మున్సిపల్ సిబ్బంది గుర్తించారు. సరస్వతీనగర్, రాజీవ్‌నగర్, వెంకటేశ్వరకాలనీలో దరఖాస్తుదారులను గుర్తించి వారి ఫొటోలను చిత్రీకరించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు డి.కృష్ణయ్య, కే.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



దేవరకద్ర: అంబేడ్కర్‌నగర్ సమీపంలోని బాలుర హాస్టల్ ఆవరణలో బుధవారం అయ్యప్ప పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ పూజకు ప్రత్యేక ఆహ్వానితులుగా బిజ్వార్ అంబత్రాయ త్రిశక్తి పీఠాధిపతులు ఆదిత్య పరాశ్రీ స్వామి హాజరయ్యారు. పడిపూజకు అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అయ్యప్ప నామస్మరణతో ఆప్రాంతం మార్మోగింది. పద్దెనిమిది మెట్లపై దీపాలను ఆదిత్య పరాశ్రీ స్వామి వెలిగించారు. కరణంరాజు గురుస్వామి, బాల్‌రాజు స్వామి, ఇంకా పలువురు స్వాములు ఆధ్వర్యంలో పరాశ్రీ స్వామి మహా మంగళహారతిని ఇచ్చారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు.

నవాబుపేట: మండలంలోని మరికల్‌లో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలో కలశం ఊరేగింపు నిర్వహించి నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు చేశారు. గురుస్వాములు వెంకటేష్, జంగయ్య సమక్షంలో కృష్ణాజీ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



స్టేషన్ మహబూబ్‌నగర్: అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ నివాసంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం తరఫున మైనార్టీ ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ పథకం ప్రారంభించినందుకు కొత్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, షేక్ మహెమూద్, సొహైల్‌ఖాన్, ఉమర్ జబీవుల్లా పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: గొల్లబండతండాలో డ్రెయినేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక 13వ వార్డులోని ఈ తండాలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మునీరుద్దీన్, ఉమర్‌పాషా, కాంగ్రెస్ నాయకులు యాదగిరిగౌడ్, చిన్నా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.